బీఆర్ఎస్‌కే ప్రజల్లో ఆదరణ

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి, అక్టోబర్ 24: దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తుండడంతో ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఎంతగానో ఆదరిస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని గూడూరులో దుర్గామాత విగ్రహం వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులను సత్కరిస్తున్న వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి దంపతులు

గ్రామ పంచాయతీ కార్మికులకు సన్మానం

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 24 : దసరా పండుగను పురస్కరించుకుని మండలంలోని తాటికొండ గ్రామ పంచాయతీ కార్మికులను సోమవారం స్థానిక సర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి దంపతులు సత్కరించారు. కార్మికులకు రూ.వెయ్యి చొప్పున అందించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సేవలతోనే గ్రామం పరిశుభ్రంగా ఉందన్నారు. దీంతో వ్యాధులు వ్యాప్తి చెందడం లేదన్నారు. పంచాయతీ కార్మికులను సత్కరించడం మనందరి బాధ్యతన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మారపాక రాములు, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి జన్మదినం సందర్భంగా గ్రామస్తులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వ నిధులతో పాటు తన సొంత నిధులతో అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జోగు గోపి

బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం

బీఆర్ఎస్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గోపి

పాలకుర్తి, అక్టోబర్ 24 : ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమని బీఆర్ఎస్ నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ జోగు గోపి తెలిపారు. రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు లక్ష మెజార్టీతో గెలుపొందుతారని ఆయన పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా మంత్రి ఎర్రబెల్లి కృషి చేశారని గోపి వివరించారు. అభివృద్ధిని ఓర్వలేని కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలను ప్రజలు నమ్మరని తెలిపారు. రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పోశాల పవన్‌గౌడ్, నాయకులు పసులాది వెంకటేశ్, పసులాది ప్రశాంత్, జంపాల రాజు, శంకర్‌నాయక్, శ్రావణ్ ,రవివర్మ ,అన్నమయ్య ,సంపత్ రెడ్డి, నరేశ్ ,సిద్ధు, వెంకటేశ్ ,మధు, శ్రీను, వెంకి పాల్గొన్నారు.

ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

• ఏసీపీ దేవేందర్‌రెడ్డి • సాయుధ బలగాల కవాతు

జనగామ చౌరస్తా, అక్టోబర్ 24 : ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏసీపీ దేవేందర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల నేపథ్యంలో మంగళవారం జనగామ పట్టణ కేంద్రంలో సబ్ డివిజన్ పోలీసులు, రెండు కంపెనీల బీఎస్ఎఫ్ సాయుధ బలగాలు భారీ కవాతు నిర్వహించాయి. పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నుంచి దయా నిలయం, సంజయ్ నగర్, ధర్మకంచ, గుండ్లగడ్డ, రైల్వే స్టేషన్, నెహ్రూ పార్కు, ఆర్టీసీ చౌరస్తా మీదుగా బతుకమ్మకుంట వరకు ఏసీపీ నేతృత్వంలో బలగాలు ఫ్లాగ్ మార్చ్ చేశారు. ఎలాంటి ఒత్తిళ్లకు భయపడకుండా ప్రతిఒక్కరూ ధైర్యంగా ఓటు వేయాలని పేర్కొన్నారు. ప్రజలకు మేమున్నామనే భరోసా కల్పించడానికి సాయుధ బలగాలతో కవాతు నిర్వహించినట్లు ఏసీపీ దేవేందర్‌రెడ్డి తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ శ్రీనివాస్, ఎస్సైలు సృజన్, శ్వేత, అరుణ్, తిరుపతి, ఏఎస్సై మనోహర్‌రావు పాల్గొన్నారు.

గార్ల : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్

బయ్యారం : సమావేశంలో మాట్లాడుతున్న తాతా గణేశ్

ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

- నవంబర్ 1న ఇల్లందుకు రానున్న సీఎం కేసీఆర్
- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, తాతా గణేశ్

గార్ల, అక్టోబర్ 24 : ఇల్లందులో నవంబర్ 1న నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్ కోరారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ నెల 26న ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా నాయక్ శేరిపురం, పినిరెడ్డి గూడెం, గోపాలపురం, చిన్న బంజర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఎస్ మండల అధ్యక్షుడు పానుగంటి రాధాకృష్ణ, ఆత్మ కమిటీ చైర్మన్ మందనపు భాస్కర్‌రావు, కోట ఉత్తరయ్య, తోట కోండల్ రావు, నాగ రాజు, షఫి, పల్లెబోయిన లింగయ్య, రెడ్డిమల్ల ఉమేశ్, గంధసిరి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

బయ్యారంలో..

బయ్యారం : సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాతా గణేశ్ కోరారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం ముఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ఇల్లెందు నియోజక వర్గాన్ని ఎమ్మెల్యే హరిప్రియా నాయక్ అన్ని విధాలా అభివృద్ధి చేశారన్నారు. బుధవారం మండలంలోని కాచానపల్లి, నామలపాడు, కొత్తపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ సత్యనారాయణ, ఆత్మ కమిటీ జిల్లా మెంబర్ ఏనుగుల ఐలయ్య, మండల అధికార ప్రతినిధి సంకు సత్తిరెడ్డి, యాత్ అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ , మండలం ప్రచార కార్యదర్శి రేపాకుల వెంకన్న,నాయకులు టీ వెంకటపతి, తొట్టి, జర్పుల శ్రీనూ నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు ఇస్లావత్ వీరన్న, చెరుకుపల్లి రవి, బాబూరావు, రాజేశ్ పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లి గెలుపు కోసం దర్గాలో ప్రార్థనలు

పాలకుర్తి, అక్టోబర్ 24 : రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు లక్ష మెజార్టీతో గెలుపొందాలని కోరుతూ టీఆర్ఎస్వీ నాయకులు మంగళవారం పర్వతగిరి మండలంలోని షరీఫ్ దర్గాను దర్శించి ప్రార్థనలు నిర్వహించారు. కేయూ జేఏసీ వైఎస్ చైర్మన్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు మేడారపు సుధాకర్ మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. పాలకుర్తి, బమ్మెర, వల్మిడి ఆధాత్మిక ప్రాంతాలుగా అభివృద్ధి చేశారని, ఊరూరా రహదారులు, ఇతర అభివృద్ధి పనులు చేశారని ఆయన వివరించారు. ఈ ఎన్నికల్లో ఎర్రబెల్లిని లక్ష మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. జలగం నాగరాజు, జోగు కృష్ణ, వంగాల అశోక్, తోకల శోభన్, నవీన్, మహేశ్, ఈశ్వర్, రవి, అంజి ,అరుణ్, సురేశ్, కిరణ్ పాల్గొన్నారు.

అన్నారం షరీఫ్ దర్గాలో ప్రార్థనలు చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

గార్లలో మసీదు సెంటర్‌లో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్

గార్లలో జాతీయ జెండా ఆవిష్కరణ

గార్ల, అక్టోబర్ 24 : విజయదశమిని పురస్కరించుకుని నిజాం కాలం నుంచి వస్తున్న అనవాయితీలో భాగంగా సోమవారం గార్ల మసీదు సెంటర్‌లో సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్ జాతీయ జెండాను ఎగుర వేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా జాతీయ జెండా విజయదశమి రోజు గార్లలో ఎగుర వేస్తారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కుమార స్వామి, ఉప సర్పంచ్ ఉమా మహేశ్వరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ భూక్యా నాగేశ్వర్‌రావు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోటీ ప్రపంచంలో లక్ష్యంతో చదవాలి

డీఎస్పీ వెంకటేశ్వర్‌బాబు

తొర్రూరు, అక్టోబర్ 24: పోటీ ప్రపంచంలో విద్యార్థులు లక్ష్యంతో చదవాలని తొర్రూరు డీఎస్పీ జీ వెంకటేశ్వర్ బాబు సూచించారు. మంగళవారం మెడికల్, ఐఐటీ, ఎన్ ఐటీ, ఇంటర్, పదో తరగతి ప్రతిభ కనబర్చిన పద్మశాలీ విద్యార్థులకు వందేమాతరం ఫౌండేషన్ ఆవరణలో జరిగిన పురస్కారాల అందజేత కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడాలన్నారు. గ్రామీణ స్థాయి విద్యార్థులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రవీంద్ర, పద్మశాలీ సంఘ నాయకులు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఈశ్వర్, సోమయ్య, రవి, పులేందర్, వెంకన్న, రమేశ్, రవీంద్రకుమార్, రవీందర్, భాస్కర్, ఉమేశ్, సరిత, సంజయ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

పురస్కారాలు అందుకున్న విద్యార్థులతో డీఎస్పీ వెంకటేశ్వర్‌బాబు, పద్మశాలీ సంఘ నాయకులు